క్లుప్తంగా

పేదలకు వస్త్రదానం



వేట్లపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వస్త్రదానం చేసిన దాత దేశిన సత్యనారాయణ

సామర్లకోట: వేట్లపాలెం గ్రామంలోని పేదలకు శనివారం వస్త్రదానం జరిగింది. కార్తిక మాసం పురస్కరించుకొని ప్రతి ఏడాది కెనాల్ రోడ్డులో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త పెండ్యాల నాగేశ్వరరావు మాస్టారు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్తిక మాసం చివరి శనివారం రోజున ప్రతి ఏడాది దాత దేశిన సత్యనారాయణ వంద మంది పేదలకు వస్త్రదానం చేశారు దీనిలో భాగంగా శనివారం ఆలయం వద్ద వస్త్రదానం, పండ్లు, ఆర్థిక సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పెండ్యాల నాగేశ్వరరావు మాస్టారు దాతను అభినందించారు.

ఘనంగా చండీహోమం



గొల్లప్రోలులో రుద్ర సహిత చండీహోమం నిర్వహిస్తున్న పండితులు

కొత్తపల్లి: గొల్లప్రోలులో వేంచేసిన ఉమారామ లింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని 108 మంది దంపతులతో పండితులు హోమం చేయించారు. ఆలయం వద్ద సాయంత్రం కార్తిక దీపోత్సవం నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా

కొత్తపల్లి: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 30 మందికి పిఠాపురం పిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కుమారి విజయ రామేశ్వరి జరిమానా విధించారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు అపరాధ రుసుం విధించినట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు. 30 మందిని కోర్టులో హాజరపరిచిన పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేష్, కోర్టు కానిస్టేబుల్ పి.సుబ్రహ్మణ్యాన్ని అభినందించారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

విద్యార్థులకు ఉపకారం

- ప్రతిభ ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం భరోసా
- ఎన్ఎంఎంఎస్‌తో సాయం
- దరఖాస్తులకు ఈ నెల 8 వరకు గడువు
- ఎంపికైతే ఇంటర్ వరకూ ఏడాదికి రూ.12వేల స్కాలర్‌షిప్



కాండ్రకోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

పెద్దాపురం: పేదరికం చదువుకు ఆటంకం కాకుడదనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు భరోసా కల్పిస్తోంది. ఎనిమిదో తరగతిలో డ్రాపౌట్స్ నివారించేందుకు ఏటా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)తో ప్రోత్సాహిస్తోంది. ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఏడాది రూ.12 వేల చొప్పున ప్రభుత్వం స్కాలర్ షిప్‌ను అందజేస్తోంది.

అర్హతలు ఇవే..

2024–25 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ మోడల్, ఎయిడెడ్, మున్సిపల్ తదితర ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌నకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు కుటుంబ వార్షికాదాయం రూ.3.50 లక్షలలోపు ఉండాలి. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతూ ఏడో తరగతిలో జనరల్, బీసీ కులాలకు చెందిన వారైతే 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ కులానికి చెందిన వారు 50 శాతం మార్కులు ఉండాలి. జనరల్, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ వారికి రూ.50 పరీక్ష ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

డిసెంబర్ 8న పరీక్ష

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 8వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పరీక్ష ఉంటుంది. పరీక్ష రెండు విభాగాలుగా ఉంటుంది. ఒకటి మెంటల్ ఎబిలిటి (ఎంఏటి) రెండో అప్టిట్యూడ్ టెస్ట్ (ఎస్ఏటీ) 6, 7, 8 తరగతి పాఠ్య పుస్తకాల్లోని సైన్స్, గణితం, సామాజిక అధ్యాయనాల విభాగాల్లో 90 మార్కుల చొప్పున మొత్తం 180 మార్కులకు పరీక్ష ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఇస్తారు. నియోజకవర్గంలో పెద్దాపురం, సామర్లకోట అర్బన్, రూరల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రతి రోజూ సాధన



కేవలం పరీక్షలు దగ్గర పడ్డాక చూద్దాం అని కాకుండా ఇప్పటి నుంచే ప్రతి రోజూ రెండు గంటల సమయం కేటాయించి చదువుకోవాలి. ఎక్కువగా అప్టిట్యూడ్‌పై దృష్టి సారించాలి. ఏటా మా పాఠశాల నుంచి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికవుతున్నారు. వారిలో నేను ఉండడం చాలా సంతోషంగా ఉంది.

– .బి.మనస్విని, తొమ్మిది తరగతి, మున్సిపల్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, పెద్దాపురం

సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఎక్కువ మంది ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ పరీక్ష రాసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఏటా రూ.12వేల స్కాలర్‌షిప్ వస్తుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

–ప్రభాకర శర్మ, పెద్దాపురం ఎంఈఓ–1, ఇన్‌చార్జి డీవైఈఓ, పిఠాపురం

చివరిలో అలజడి



పిఠాపురం–ఉప్పాడ రోడ్డులో ధాన్యం రాశులపై కప్పిన బరకాలు

కొత్తపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుపాన్ కారణంగా చిరుజల్లులు, వర్షాలు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గంలో వరిసాగు చేసిన రైతులు వడివడిగా పంటను ఒబ్బిడి చేసుకుంటున్నారు. చేతికి వచ్చిన పంటను కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కోసి పనలపై ఉన్న పంటను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని రాశులుగా చేసి బరకాలతో కప్పి కాపాడుకుంటున్నారు. పంట ఒబ్బిడి పనుల్లో అన్నదాతలు బిజీగా ఉన్నారు.

ఉత్సాహంగా కాపు కార్తిక వన సమారాధన



సామర్లకోటలోని కాపు కార్తిక సమారాధనలో మాట్లాడుతున్న నిమ్మకాయల చిన రాజప్ప

సామర్లకోట: స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో శనివారం కాపు కార్తిక వన సమారాధన ఉత్సాహంగా జరిగింది. కాపు యువత చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్మిక సంఘ నాయకుడు దవులూరి సుబ్బారావు, కొడా చైర్మన్ తుమ్మల బాబు, కాపు సంఘ జిల్లా అధ్యక్షుడు వీవై దాసులు పిలుపు నిచ్చారు. కాపు యువత ఆధ్వర్యంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విస్తరణ శిక్షణ కేంద్రంలోని ఉసిరి చెట్టుకు, కేదారేశ్వరస్వామికి పూజలు చేసి వన సమారాధనను ఎమ్మెల్యే ప్రారంభించారు. పదో తరగతి, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు దవులూరి సుబ్బారావు, తుమ్మల బాబులు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డ్యాన్సు పోటీలు ఎంతగానో అలరించాయి. సుమారు 10వేల మంది వన సమారాధనకు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు పడాల సంజీవ్‌కుమార్, గోరకపూడి చిన్నయ్యదొర, ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి, నిమ్మకాయల రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. సామర్లకోట కాపు, బలిజ, తెలగా, వంటరికి చెందిన యువకులు కాపు సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాపు నాయకులను సత్కరించారు.

శృంగార వల్లభుడి ఆలయానికి భక్తుల తాకిడి



భక్తుల నుంచి పూజలందుకుంటున్న తిరుపతి శృంగార వల్లభ స్వామి



స్వామి వారి దర్శనం కోసం ఆలయం లోపల వేచి ఉన్న భక్తులు

పెద్దాపురం: తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుడి ఆలయానికి కార్తిక మాసం ఆఖరి శనివారం భక్తులు బారులు తీరారు. ఆలయ ఈఓ వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. కార్తిక మాసం స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా రూ.3,00,503 ఆదాయం సమకూరినట్టు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. సుమారు 12 వేల మంది భక్తులకు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కష్ణమూర్తి, మొయిళ్ల రాయన్న, ఆలయ సిబ్బంది సేవలందించారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు పెంచాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు



మున్సిపల్ కమిషనర్‌కు సామర్లకోట ఇంజినీరింగ్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు

సామర్లకోట: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గత 25 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు జీతాలు పెంచాలని ఇంజినీరింగ్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు శనివారం మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యకు వినతిపత్రం అందజేశారు. చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలను గడుపుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.15వేలు జీతం కాగా చేతికి రూ.13,087 వస్తుందని దాంతో ఏవిధంగా కుటుంబాన్ని పోషించుకోవాలని వారు ప్రశ్నించారు. ఇంజినీరింగ్ శాఖలో 27 మంది టెక్నికల్, నాన్ టెక్నికల్ కార్మికులు పని చేస్తున్నారని, టెక్నికల్ సిబ్బందికి రూ.29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ.24,500 చెల్లించాలన్నారు. 15 సంవత్సరాలు పైబడి పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించడంతో 365 రోజులు పని చేస్తున్నామని చెప్పారు. విధి నిర్వాహణలో చనిపోయిన వారికి రూ.10లక్షలు ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. తమ డిమాండ్‌లను ఈ నెల 8వ తేదీ లోపు పరిష్కరించకపోతే 9 నుంచి ఇంజినీరింగ్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టు సిబ్బంది విధులను బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఉండవిల్లి వీవీ రామరాజు, కార్యదర్శి పులపకూరి రామకృష్ణ, ఉప కార్యదర్శి కాటంరెడ్డి ఏసు, కోశాధికారి నక్క రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాన్ని తక్షణమే నిలిపివేయాలి



కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీస్తున్న సీనియర్ కౌన్సిలర్ రాజశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంగతాయారు

- ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ కట్టడం జరగడానికి వీలులేదు
- పార్కు అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్యమా...!
- క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ గుర్తు రాలేదా...?
- అధికారులపై కౌన్సిల్ సభ్యుల ఆగ్రహం
- వాడీవేడిగా పెద్దాపురం మున్సిపల్ సమావేశం

పెద్దాపురం: ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఆర్టీసీ స్థలంలో అక్రమ కట్టడాలు జరిపితే అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం సరికాదని కాదని పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మండిపడ్డారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఆనుకుని అక్రమ కట్టడాలపై «సాక్షి»లో ప్రచురితమైన «అసలే ఇరుకు అపై కట్టడాలా» కథనంపై కౌన్సిల్ అధికారుల తీరును దుయ్యబట్టింది. ప్రజలకు ఇబ్బంది కల్గించే ఏ కట్టడం పట్టణంలో జరగడానికి వీలులేదని, తక్షణమే అనధికార కట్టడాలని ఆపాలని అధికారులకు సూచించింది. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, కౌన్సిలర్లు పప్పల దుర్గారావు, త్సలికి సత్య భాస్కర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించే షాపింగ్ కాంపెక్లెస్ వల్ల నిత్యం ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోందన్నారు. అయినా ఆర్టీసీ అధికారులకు నోటీసులు ఇవ్వాల్సిన మున్సిపల్ అధికారులు లేఖ రాశాం అనడం కరెక్ట్ కాదని, వెంటనే వారికి నోటీసులు ఇచ్చి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఆపాలని సూచించారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని కాంప్లెక్స్‌లో షాపుల నిర్మాణం ఆపాలని ఆదేశించారు. కౌన్సిలర్ రాజశేఖర్ శతాబ్ది పార్కు అభివృద్ధి విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉన్నారన్నారు. సత్వరమే పార్కు అభివృద్ధిపై చర్యలు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ రాజశేఖర్, చైర్ పర్సన్ తులసీ మంగతాయారు మాట్లాడుతూ పట్టణంలో గోదావరి జలాల పంపిణీ పూర్తి స్థాయిలో జరగడం లేదని, ఎక్కడిక్కడ పైపెలైన్లు లీకవుతున్నా అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మండిపడ్డారు. పట్టణ ప్రజలకు పూర్తి స్థాయిలో గోదావరి నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. కౌన్సిలర్ సత్యభాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న బూస్టర్ ప్రాంగణం వ్యర్థంగా ఉందని, దానిని అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. పట్టణంలో అన్యాక్రాంతమౌతున్న చెరువు స్థలాలను వాకింగ్ ట్రాక్‌గా మారిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కౌన్సిలర్ విడదాసరి రాజా మాట్లాడుతూ ఐదో వార్డులో డ్రైన్, శ్మశాన వాటిక అభివృద్ధిపై సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ కృష్ణబాపూజీ మాట్లాడుతూ పట్టణంలో టిడ్కో లబ్ధిదారులకు తమ గృహలను అందజేయాలన్నారు. ఇళ్ల మంజూరైన సొంతింటి కల కలగానే మిగిలుతుందని, అధికారులు చొరవచూపి టిడ్కో గృహ లబ్ధిదారులకు ప్లాట్లు అందజేయాలన్నారు. అనంతరం ప్రజా సమస్యలపై వాడీవేడి చర్చ సాగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డీఈ ప్రకాశరావు, ఏఈ కృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, కౌన్సిలర్లు ఆరెళ్ల వీర్రాఘవులు, సిమ్మ సూర్యావతి, పెంటకోట సత్తిబాబు, కో–ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం – న్యూఢిల్లీ	ప్రతిరోజు	00–08	00–10
12703	హౌరా – సికింద్రాబాద్	ప్రతి రోజు	00–44	00–45
11020	భువనేశ్వర్–బెంగళూరు	ప్రతిరోజు	00–54	00–55
17220	విశాఖపట్నం–మచిలీపట్నం	ప్రతిరోజు	01–04	01–05
12552	కామాఖ్య – బెంగళూరు	శుక్ర	01–08	01–10
22883	పూరి – బెంగళూరు	శని	01–23	01–25
22707	విశాఖపట్నం–తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01–23	01–25
18519	విశాఖ–లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01–43	01–45
22859	పూరి – చెన్నై సెంట్రల్	సోమ	03–13	03–15
22825	షాలిమార్–చెన్నై సెంట్రల్	బుధ	03–44	03–35
17258	కాకినాడ–విజయవాడ	ప్రతి రోజు	04–33	04–35
12755	కాకినాడ–భావనగర్	గురు	05–53	05–55
17481	బిలాస్‌పూర్–తిరుపతి	బుధ,ఆది	05–49	05–50
17479	పూరి – తిరుపతి	బుధ, ఆది	05–49	05–50
22851	సంత్రాగచ్చి–మంగుళూరు	శుక్ర	06–13	06–15
18045	షాలిమార్–హైదరాబాద్	ప్రతి రోజు	06–33	06–35
17206	కాకినాడ–సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06–24	06–25
22701	విశాఖపట్నం–విజయవాడ	గురు, ఆది	07–48	07–50
12773	షాలిమార్–సికింద్రాబాద్	గురు	08–03	08–05
12805	విశాఖ–లింగంపల్లి	ప్రతి రోజు	08–44	08–45
17221	కాకినాడ–లోకమాన్యతిలక్	బుధ, శని	09–23	09–25
17240	విశాఖ–గుంటూరు	ప్రతీ రోజు	09–59	10–00
22807	సంత్రగాచి–చెన్నై	బుధ, శని	09–43	09–45
22841	సాంత్రగచ్చి–తాంబరం	మంగళ	09–44	09–45
18567	విశాఖ–కొల్లాం	గురు	09–44	09–45
12803	విశాఖ–నిజాముద్దీన్	సోమ,శుక్ర	10–18	10–20
18503	విశాఖ–సాయినగర్	గురు	10–38	10=40
12835	హటియా–బెంగుళూరు	మంగళ,బుధ	11–03	11–05
12376	జసిదీహ్–తాంబరం	గురు	11–04	11–05
18637	హటియా–బెంగళూరు	ఆది	11–04	11–05
22837	హటియా–ఎర్నాకులం	మంగళ	11–04	11–05
18111	టాటానగర్–బెంగళూరు	శుక్ర	11–04	11–05
13351	ధన్‌బాద్–అలప్పుజ	ప్రతి రోజు	11–29	11–30
12863	హౌరా–బెంగళూరు	ప్రతి రోజు	14–44	14–45
17644	కాకినాడ–పుదుచ్చేరి	ప్రతి రోజు	14–53	14–55
18047	షాలిమార్–వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14–59	15–00
12717	విశాఖ–విజయవాడ	ప్రతి రోజు	15–14	15–15
17250	కాకినాడ–తిరుపతి	ప్రతి రోజు	15–28	15–30
18463	భువనేశ్వర్–బెంగళూరు	ప్రతి రోజు	15–43	15–45
17488	విశాఖపట్నం–కడప	ప్రతి రోజు	16–39	16–40
12845	భువనేశ్వర్–బెంగళూరు	ఆది	16–29	16–30
12660	షాలిమార్–నాగర్‌కోయిల్	గురు	16–28	16–30
12839	హౌరా–చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16–29	16–30
17210	కాకినాడ–బెంగుళూరు	ప్రతి రోజు	17–38	17–40
15906	డిబ్రూఘర్–కన్యాకుమారి	సోమ	17–54	17–55
17015	భువనేశ్వర్–సికింద్రాబాద్	ప్రతి రోజు	19–03	19–05
12737	కాకినాడ–లింగంపల్లి	ప్రతిరోజు	19–33	19–35
12727	విశాఖ–హైదరాబాద్	ప్రతి రోజు	19–53	19–55
20803	విశాఖ– గాంధీధాం	గురు	20–23	20–25
20819	పూరి– ఓఖా	ఆది	20–23	20–25
12861	విశాఖ–కాచిగూడ	ప్రతి రోజు	20–59	21–00
22801	విశాఖ– చెన్నై	శుక్ర	21–18	21–20
12783	విశాఖ–సికింద్రాబాద్	ఆది	21–18	21–20
22869	విశాఖ–చెన్నై	సోమ	21–18	21–20
12898	భువనేశ్వర్–పుదుచ్చేరి	మంగళ	21–18	21–20
22879	భువనేశ్వర్–తిరుపతి	శని	21–38	21–40

పంచారామ క్షేత్రంలో పూజలు



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని స్వామివారు



బాలాత్రిపుర సుందరి అమ్మవారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం పూజలు కొనసాగాయి. కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో తెల్లవారు జాము నుంచి భక్తులు పూజలు చేశారు. ఆలయంలో గోపూజ, స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలతోపాటు ఉప ఆలయాల్లోను అర్చకులు పూజలు చేశారు. స్వామివారి తొలి అభిషేకాన్ని తిలకించడానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ఆలయానికి వచ్చిన భక్తులు కాలభైరవ స్వామి, ధ్వజస్తంభం, రావిచెట్టు, జమ్మి చెట్టు, ఉసిరి చెట్టు, తులసీ మొక్కల వద్ద దీపాలు వెలిగించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్, చెరుకూరి రాంబాబు, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, సన్నిధిరాజు అంజిబాబు, కుమార్, భాస్కర్‌లు పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం దేవస్థాన అన్నదాన ట్రస్టు ద్వారా అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఘనపాఠి శ్రీపాదరాజశేఖరశర్మ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి స్వామి వారికి లక్ష బిల్వార్చన చేశారు. ధ్వజస్తంభం వద్ద ఈఓ భళ్ల నీలకంఠం, ఉత్సవ కమిటీ చైర్మన్ కంటేబాబు దంపతుల ఆధ్వర్యంలో ఆకాశదీపానికి పూజలు చేసి, ధ్వజస్తంభం శిఖర భాగంలో ఏర్పాటు చేశారు.

వైభవంగా కార్తిక దీపోత్సవం



తాటిపర్తిలో ఆకట్టుకున్న దీపాలంకరణ



సామర్లకోట పంచారామ క్షేత్రంలో జ్యోతిర్లింగార్చన

కొత్తపల్లి: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో వేంచేసిన అపర్ణాదేవి ఆలయంలో శనివారం రాత్రి కార్తిక దీపోత్సవం నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని దీపాలంకరణ సేవ ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆకారంలో పూలతో అలంకరించి దీపాలను వెలిగించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీపాలు వెలిగించేందుకు భక్తులు పోటీ పడ్డారు.

ఆకట్టుకున్న జ్యోతిర్లింగార్చన

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో శనివారం రాత్రి దీపారాధన సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చన ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయంలో లక్షపత్రి పూజలు చేసు కొనే భక్తుల జ్యోతిర్లింగార్చన చేశారు. పూజలు అనంతరం భక్తులు దీపాలను వెలిగించగా మిగిలిన దీపాలను ఆలయానికి వచ్చిన భక్తులు వెలిగించారు. ఆదివారం రాత్రి కోటి దీపోత్సవం ఉంటుందని ఈఓ భళ్ల నీలకంఠం తెలిపారు.